తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
2 సెప్టెంబర్ 2025

# సీపీఎస్ ఉద్యోగులకు.. ఇదే చివరి విద్రోహదినం కావాలి



**హైదరాబాద్,సెప్టెంబర్, 01 (జనం సాక్షి):**
సీపీఎస్‌ను రద్దు చేసి ఒపీఎస్ విధానంను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సీపీఎస్ ఉద్యోగులకు ఇదే చివరి విద్రోహదినం సెప్టెంబర్ 1వ తేదీ కావాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి ఆకాంక్షించారు. సీపీఎస్ ను రద్దు చేసి ఒపీఎస్ విధానంను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీపీఎస్ విధానంలో లోపాలున్నాయి కాబట్టి యూపీఎస్ వచ్చిందన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సంపూర్ణ మద్దతుతో తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభలో లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వంపై అర్థిక భారం లేదన్నారు. ఒపీఎస్‌ను అమలు చేస్తే సీఎం చరిత్రలో నిలుస్తారన్నారు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు శాపంగా మారిందన్నారు. ఉద్యోగులకు పెన్షన్ భిక్ష కాదు కనీస హక్కు అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. అనేక క్లిష్ట పరిస్థితులను పరిష్కరిస్తున్న సీఎం ఓపీఎస్‌ను కూడా అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను అన్నారు. ప్రభుత్వం పై ఎలాంటి భారం లేదు కాబట్టి ఒపీఎస్ విధానంను అమలు చేస్తే సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఇదే సెప్టెంబర్ 1వ తేదీ సీపీఎస్ ఉద్యోగుల కు చివరి విద్రోహ దినం అవుతుందన్నారు. సీఎం మన సమస్యను మానవీయ కోణం లో పరిష్కరిస్తోందని నమ్మకం ఉందన్నారు. రెవెన్యూ శాఖకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువచ్చినట్లుగానే సీపీఎస్ ఉద్యోగులకు మంచి రోజులు వస్తాయని లచ్చిరెడ్డి తెలిపారు. పెన్షన్ ప్రాథమిక హక్కు అని ఇటీవల సుప్రీం కోర్టు తన తీర్పులో వెల్లడించిందని సీపీఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం అన్నారు. పెన్షన్ గౌరవప్రథమంగా జీవించే హక్కులో భాగమే అన్నారు. ఇందులో కీలకమైన అంశాలు. పిక్స్‌డ్ పెన్షన్, పిక్స్‌డ్ పేమెంట్ వంటి మౌలిక తేడాలున్నాయన్నారు.



గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పాతబస్తీలోని పలు కాలనీల్లో భారీగా గణనాథులను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా సోమవారం పలు ప్రాంతాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాగాచుడీ బజార్ లో ఆక్స్ ఫర్డ్ స్కూల్ సమీపంలో ఆల్ ఫ్రెండ్స్ వీర్ రుద్ర పరిషత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేషుడికి వ్యాపారవేత్త నందుకుమార్ తన కుటుంబసభ్యులతో వచ్చి పూజలు నిర్వహించారు. ఆపై అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మకుమార్, ధర్మవీర్, అనిల్, రాణి, విజయలక్ష్మి, స్మిత, రుషభ్, ప్రణీత్, విశల్, ఆయుష్, ప్రీతి, సృష్టి, భూమిక తదితరులు పాల్గొన్నారు.







# బీటీ రోడ్లు ఉన్నా.. బస్సు సౌకర్యం సున్నా

- బొంరాస్ పేట మండల గ్రామాలకు రాని పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులు
- ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న విద్యార్థులు,ప్రజలు
- పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- కోస్గిలో డిపో ఉన్న సరిపడా బస్సులు లేవాయే

➤ 4లో..

# కాలుష్య రక్కసి కోరల్లో ఎదులాబాద్ చెరువు

- లక్షలాది రూపాయల విలువైన చేపల మృత్యువాత
- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి



**ఘట్కేసర్ సెప్టెంబర్, 1 (జనం సాక్షి):**
మేడ్చల్ నియోజకవర్గం రాష్ట్ర ఖజానాకు డబ్బు అందించే ఖర్జానగా మారిన క్రమంలో ఇక్కడ ఏర్పాటు చేయబడ్డ పరిశ్రమలు,డంప్ యార్డులు వెదజల్లుతున్న కాలుష్యం ఈ ప్రాంత ప్రజల జీవితాలకు మరణ శాసనాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి. చర్లపల్లి పరిశ్రమలు మరియు డంప్ యార్డ్ వల్ల వెదజల్లే కాలుష్యం కారణంగా ఎదులాబాద్ చెరువులో దాదాపు 30 లక్షల రూపాయల చేపలు మృత్యు వాత పడ్డ విషయం తెలుసుకొని చెరువును పరిశీలించారు. ఈ అంశంపై మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ తో వీడియో కాల్ ద్వారా పరిస్థితిని తెలియజేయడం జరిగింది. ఈ విధంగా ప్రతి ఏడు మత్యకార సోదరులు లక్షలాది రూపాయల నష్టం జరగడం ఈ కలుషిత నీటి వల్ల పశువుల పాలు కూడా కలుషితం అవుతూ రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. పాలకులుగా ఉన్న పార్టీల ఎమ్మెల్యేలు మాత్రం మొద్దు నిద్రను ప్రదర్శిస్తూ.. ఈ ప్రాంత ప్రజల ఉసురు పోసుకుంటున్నారు. ప్రభుత్వం లక్షణమే ఈటిపి (ఎఫ్లుయేంట్ ట్రీట్మెంట్ ప్లాంట్) ఏర్పాటు చేసి ఈ కాలుష్య జలాలను శుద్ధిచేయాలి, కాలుష్య పరిశ్రమలను ఇక్కడ నుండి తరలించాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల మత్సకార్యుల ప్రెసిడెంట్ వెంకటేష్, మాజీ సర్పంచ్ వేణు గోపాల్, మండల కార్యదర్శి రమేష్ నాయుడు, బాధిత మత్సకార్యుల తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీని డిసిఎం ఢీకొట్టడంతో వ్యక్తి దుర్మరణం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** రహదారి పై స్కూటీ ని డీసీఎం ఢీకొట్టడంతో ఓ గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని తొండపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగింది. శంషాబాద్ నుంచి షాద్నగర్ వైపు వెళ్తున్న స్కూటీని డీసీఎం ఢీ కొట్టి చాలా దూరం వరకు ఈడ్చికెళ్లడంతో మృతుడి తల భాగం నుండి వేరైయింది. కేసు నమోదు చేసుకున్న శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**కేశంపేట్, సెప్టెంబర్ 1(జనంసాక్షి) :** మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు సాజిత్ తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుద్ధమైన మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో 35 వేల తన సొంత ఖర్చులతో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయించాడు. ఈ సందర్భంగా సాజిత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన సాజిద్ ను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్, శ్వేత, శివ లీల , మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, నాయకులు రామస్వామి, సోమరాజు అశోక్, సురేష్, జంగయ్య, బాలరాజ్, లక్ష్మీనారాయణ, లింగం, నవీన్, మహేష్, శేఖర్, శ్రీను, షబ్బీర్, కిరణ్, వెంకటేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## గణపయ్య దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

- బిజెపి యువ నాయకుడు పాలాది శ్రీనివాస్



**కేశంపేట్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** గణపయ్య దీవెనలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని బిజెపి యువ నాయకుడు పాలాది శ్రీనివాస్ ఆకాంక్షించారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 15 వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేయడానికి 50 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్కల గెలువారెడ్డి, తట్టేపల్లి నరసింహ, ఎలుగని యాదగిరి , చుక్క రాజు, లెంకపోతుల శివ, రొయ్యల అనిల్ పాల్గొన్నారు.

## అల్వాల్ లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో వైభవంగా గణేశ్ నవరాత్రులు



**అల్వాల్,సెప్టెంబర్ 1(జనంసాక్షి):** అల్వాల్ లక్ష్మీ ఎన్‌క్లేవ్ కాలనీ వినాయక మండపంలో ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మండపానికి విచ్చేసిన అల్వాల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, డీఐ తిమ్మప్ప వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులతో మమేకమై వినాయకోత్సవాల నిర్వహణను అభినందించారు. కాలనీలో అంగరంగ వైభవంగా సాగుతున్న ఉత్సవాల పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నిరుపేదల రేషన్ కార్డుల కల ప్రజాపాలనలో సాకారం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- ఆరుట్లలో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే నిరుపేదలకు రేషన్ కార్డుల కల సాకారం అయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డు పొందిన లబ్దిదారులకు సోమవారం నుండి సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆరుట్ల లోని రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని నిరుపేదలు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసిందని నేటి నుండి వారికి బియ్యం పంపిణీ కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ ప్రధానకార్యదర్శి దాసరమోని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల విద్యాలయంలో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** మంచాల మండల పరిధిలోని రంగాపూర్ లోని గిరిజన సంక్షేమ మినీ గురుకుల బాలికల విద్యాలయం నందు అవుట్ సోర్సింగ్ ద్వారా పిఈటి మరియు కుక్ గా విధులు నిర్వహించేందుకు గాను స్థానిక మంచాల మండల పరిధిలోని అర్హులైన స్థానిక గిరిజన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, హెచ్ఎం హాస్టల్ వార్డెన్ లీలావతి ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు శక్తి కలవారు తమ బయోడేటా తో పాటు విద్యారత ధ్రువీకరణ పత్రాలు సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు సాయంత్రం 4 గంటల లోగా రీజినల్ కోఆర్డినేటర్ రాజేంద్రనగర్ నందు సంప్రదించాలని కోరారు. పీఈటి పోస్టుకు డిగ్రీతో పాటు బిఎడ్, కుక్ పోస్ట్‌కు పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు.

### రేబీస్ ఫ్రీ తెలంగాణ

## ఉచిత యాంటీ రేబిస్ టీకా శిబిరం




**అబ్దుల్లాపూర్మెట్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** రేబీస్ వ్యాధి నిర్మూలనలో భాగంగా హైదరాబాదు బ్లూ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యాంటీ రేబిస్ టీకా శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరం సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి లోని అంబేద్కర్ భవన్, వార్డు నం. 8లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ ప్రజలకు తెలియజేస్తూ, మున్సిపాలిటీ పరిధిలో నివసించే పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉచితంగా అందించే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ద్వారా కుక్కలకు రక్షణ కల్పించవలసిందిగా కోరారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎనిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గణనాధునికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి జనరల్ సెక్రటరీ మంకాల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలన్నారు అదేవిధంగా పాడిపంటలు మంచిగా పండి వర్షాలు బాగా కురవాలని అందరికీ మంచి జరగాలని వినాయకుని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం హనుమంత్ సురేష్ బన్నీ బాలరాజ్ మహేష్ శివ శంకర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ఆల్ పార్టీ మీటింగ్‌లో జాతీయ పార్టీకి అవమానం

- అధికారులను నిలదీసిన బిఎస్పీ మండల అధ్యక్షుడు ఆర్ చెన్నయ్య



**జిల్లేడ్ చౌదరిగూడ సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ఓటర్ల జాబితా తప్పిదాల పై అన్ని పార్టీలతో సమీక్ష జరిపి తగిన నిర్ణ యాలు అధికారులు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది ఈ నేపథ్య ంలో చేన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర మండల అధికారుల దాకా ఎన్ని పార్టీలు ఉంటే అన్ని పార్టీల ఆదక్షులతో సమీక్ష జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జిల్లేడ్ చౌదరి గూడ మండల ఎంపీడీవో కార్యా లయంలో మండల అధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆగస్టు 30 శనివారం రోజు ఓటరు జాబితా పైన ఆల్ పార్టీ మీటింగ్ జరిగింది ఇం దులో జాతీయ పార్టీ అయిన బిఎస్పి మండల అధ్యక్షుడు పాల్గొనలేరు. రాష్ట్ర వ్యాప్తంగా అద్యక్షులకు సమాచారం ఇచ్చారు ఇక్కడ మాత్రం ఆ పార్టీనీ అధికారులు గుర్తించక పోవడంతో వారి పై అధ్యక్షుడు ఆర్ చేన్నయ్య మండిపడ్డారు. దేశంలో జాతీయ పార్టీలు మూడే మూడు ఉన్నాయి ఆ పార్టీను అధికారులు గుర్తించుకుంటే ఎలా అని ప్రశ్నించారు.

## గ్రంధాలయాలతో మేధోశక్తి పెరుగుతుంది

- మేడ్చల్ జిల్లా గ్రంధాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి




**శామీర్ పేట్ (జనంసాక్షి):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లో 18 శాఖ గ్రంథా లయాలు నడుస్తున్నాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమ వారం శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న జనాభా ఆధారంగా జిల్లా కు మరో 14 కొత్త శాఖ గ్రంధాలయాల కోసం తీర్మానం చేసి పర్మిషన్ కోసం ప్రభుత్వానికి తీర్మాణం పంపడం జరిగిందని తెలిపారు. మేడ్చల్ జిల్లా ప్రజల మీద సీఎం రేవంత్ రెడ్డికి ఉందని త్వరలోనే 14 గ్రంథా లయాలకు అనుమతి రాబోతుందన్నారు. మధ్యంతరంలోనే ఆగిపోయిన కీసర గ్రంథా లయాన్ని ప్రారంభించు కోవడంతో పాటు, భవనాలు పూర్తి అయిన దేవరయాంజాల్, అలియాబాద్ శాఖ గ్రంధాలయాలను త్వరలోనే ప్రారంభించు కోవడం జరుగుతుందన్నారు. పాఠకుల ప్రాధాన్య తను ఇస్తూ గ్రంధాలయాలను ఏర్పాటు చేసు కోవడం జరుగుతుందన్నారు. పాఠకులకు కావలసిన పుస్తకాలు వారిని అడిగి తెలుసుకుని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసకాయల వెంకటేష్, పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్న పడి గాపులు



**షాబాద్, సెప్టెంబర్ 01(జనంసాక్షి):** పంట ఎదుగుదలకు దోహదపడే యూరియా సకాలంలో అందక రైతన్నలు పడిగాపులు గాస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్ర లో ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని పిఎసిఎస్ కార్యాలయం ఎదుట రైతులు క్యూ లైన్ లో వేచి ఉన్న పట్టించుకునే నాధుడే లేడు అని వాపోయారు. నామ మాత్రము టోకెన్లు ఇచ్చి యూరియా కొరత ఉందని చేతులు దులుపుకొని రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికే వెన్నుముక అయినా రైతన్నల పరిస్థితి అరగోస పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నిమ్స్ గణేశుడికి ఆర్.కృష్ణయ్య పూజలు



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 01 (జనంసాక్షి) :** నిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో నిమ్స్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్ననాశకుడైన గణపతి ఆశీస్సులతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న రోగులు త్వరగా కోలుకోవాల ని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్,జాతీయ బిసి సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.పద్మ, మీడియా రిలేషన్స్ ఆఫీసర్ సత్యగౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, శ్రీనివాస్, రాజు, శ్యామ్ వేంకటేష్, వైద్యులు, ఇతర సిబ్బంది, పాల్గొని గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్.కృష్ణయ్యను శాలువతో సత్కరించి ప్రసాదాలు అందచేశారు.

## జగద్గిరిగుట్ట డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

- కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో దాదాపు 65 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులనుఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్లో అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి సదుపాయము తదితర మౌలిక వసతులు కల్పనలో రాజీ పడకుండా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి బాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు గణేష్, మల్లేష్ గౌడ్ విట్టల్ ముదిరాజ్, మల్లాచారి, కె.వి రాజు,మంజుల, సోమయ్య, సాయిలు యాదవ్,హనుమంతు, త్రివేణి,బస్తివాసులు పాల్గొన్నారు.

## రాజకీయ పరంగా బీసీలకు 42 శాతం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీకీ కృతజ్ఞతలు

- కృతజ్ఞతలు తెలిపిన యువ నాయకులు క్రిష్ణ యాదవ్



**దోమ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** తెలంగాణ ప్రదేశ్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన నిర్ణయం పట్ల ఉదన్ రావు పల్లి కాంగ్రెస్ యువ నాయకులు క్రిష్ణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ రిజర్వేషన్ అమలు దిశగా కృషి చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వికారాబాద్ జిల్లా డీసీసీబి అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు వారి వాటా రాజకీయ అవకాశాలు కల్పించాలనే రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణలో నెరవేరుతున్నాయని అన్నారు.

## షాపూర్ నగర్ లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ షింబీపూర్ రాజు ల సూచనల మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు సోమవారం షాపూర్ నగర్ లోని ఉషోదయ టవర్స్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కార్పొరేటర్లు, టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీడు బారిన తెలంగాణను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. 125 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేయలేని పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. కేవలం కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును బూచిగా చూపిస్తుందని వారు ఆరోపించారు. కాళేశ్వరం పై నివేదిక ఇచ్చిన పిసి గోష్ కమిషన్ కాదని కాంగ్రెస్ పార్టీ కమిషన్ మాత్రమేనని ఎద్దేవా చేశారు. కమిషన్ పేరుతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఆడుతున్న ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఆటో రిక్షా స్టాండ్‌ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని పాండు బస్తీలో ఆటో రిక్షాలు నిలుపుకోవడం కోసం ఏర్పాటుచేసిన (స్టాండ్) స్థలాన్ని బిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ప్రయాణికులను తమ గమ్యానికి చేరుస్తున్న వారిలో ఆటో రిక్షాలు మొదటి స్థానంలో ఉంటారన్నారు. ఆటో కోసం వెతుకుతున్న వారికి సులభంగా ఉండడానికి ఆటో స్టాండ్ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. నగరంలో ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చడంలో ఆర్టీసీ బస్సుల తర్వాత స్థానం ఆటో వాలలే అన్నారు. ఈ కార్యక్రమంలో పాండుబస్తీ కమిటీ నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఎస్.వై నగర్ నూతన అధ్యక్షుడుగా పి కాంతారెడ్డి

- కాలనీ అభివృద్ధి కై నిరంతరం కృషి చేస్తా
- అధ్యక్షుడు కాంతా రెడ్డి



**బోడుప్పల్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లోని ఎస్.వై నగర్ కాలనీ లో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో పి.కాంతారెడ్డి విజయం సాధించడం జరిగింది. వారితో పాటుగా ప్రధాన కార్యదర్శులుగా ఎస్.రవి యాదవ్, గిరి కొండపల్లి, కోశాధికారి వి.రాజేందర్ తో పాటుగా నూతన కార్యవర్గం ప్రకటించడం జరిగింది. ఇ సందర్భంగా నూతన అధ్యక్షులు పి.కాంతారెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తూ కాలనీ అభివృద్ధి కి పాటుపడుతానని తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీలోని త్రాగునీటి, డ్రెయినేజీ, రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో నూతన కమిటీ సలహాదారులు పి.బాలకృష్ణారెడ్డి, జి. కొండలరావు,రవిందర్ రెడ్డి,యం సుబ్బారెడ్డి,మునీరహ్మద్,లూడదయ్య, ఉపాధ్యక్షులు పి.రవి, డి.నర్సింహ,పరశురాం సంయుక్త కార్యదర్శులు ఎస్.అక్షయ్, ఆంజనేయులు, డి.విజయ్, షేఖ్ జైనూల్, కె.రవి,పాండు, తివారి,ఎల్లారెడ్డి, నరేందర్, ప్రసాద్,శరత్,దినేష్,సతీష్,యాకుబ్ కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## జగన్ గూడలో ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్ ప్రారంభం



**శామీర్ పేట్ (జనంసాక్షి):** 69వ ఎస్‌జిఎఫ్ షామీర్పేట్ జోనల్ లెవెల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ జీనియస్ గ్రామర్ హై స్కూల్ జగన్ గుడా లో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంసీ పల్లి ఎంఈఓ భాగ్యమణి, శామీర్పేట్ ఎంఈఓ కమలాకర్, స్థానిక పాఠశాల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి,స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ కల్పనా రెడ్డి షామీర్పేట్ జోనల్ సెక్రెటరీ గుర్రం సత్తిరెడ్డి ఈ యొక్క క్రీడలని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు నాగలక్ష్మి గోపాల్ చారి, జ్యోతి, మదన్ మోహన్ రెడ్డి , వీరారెడ్డి, శ్వేత పాల్గొనడం జరిగింది.ఈ టోర్నమెంట్లో దాదాపు 180 జట్లు పాల్గొనడం జరుగుతోందని దాదాపు క్రీడాకారులు 2200 పాల్గొంటున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## మచ్చబొల్లారం బుర్రన్న గుడిలో అన్నదానం



**అల్వాల్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ 133వ డివిజన్ మచ్చబొల్లారం పరిధిలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని బుర్రన్న గుడి వద్ద భక్తిశ్రద్ధల నడుమ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ.. "గణనాథుని పూజలు ఆర్భాటంగా కాకుండా భక్తిశ్రద్ధలతో జరగాలి. పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదానం చేస్తేనే అసలైన పూజ అవుతుంది. ఆ భావంతోనే నేను నా మిత్రుడు విజయ్‌తో కలిసి అన్నదానం నిర్వహించాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, డప్పు రాజు, శ్రీనివాస్, జితేందర్, వెంకటేష్, దుర్గేష్‌తో పాటు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 5 లక్షల ఎల్ ఓసి అందజేసిన

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన గడిల సుమిత్ర కుటుంబ సభ్యులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా సోమవారం 5 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని అందజేశారు. అనారోగ్యానికి గురైన సుమిత్ర నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడెం రాములు యాదవ్, రఘు పతి రెడ్డి, మర్రి కృష్ణారెడ్డిలు తదితరులు ఉన్నారు.

# నూతన తాహసిల్దార్ దీపక్

## శ్యామ్సన్‌కు సన్మానం



**కొడంగల్, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నూతన తాహసిల్దార్ దీపక్ శ్యామ్సన్ పదవి బాధ్యతలు చేపట్టారు. సోమవా రం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, సేవాలాల్ మండల కమిటీ అధ్యక్షుడు మోతిలాల్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా తాహసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హీరాసింగ్ ,భీమ్లా నాయక్ పాల్గొన్నారు.

# శామీర్ పేట్ ప్రెస్ క్లబ్‌లో టియుడ బ్ల్యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం



**శామీర్ పేట్ (జనంసాక్షి):** వర్కింగ్ జర్నలిస్ట్ గా పని చేసే ప్రతి ఒక్కరూ సభ్యులుగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ అధ్య క్షులు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్ లు అన్నారు. సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ సూచనలతో శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, భూపాల్, నర్సింగ్ రావు, వెంకట్ రెడ్డి, శ్రీహరి, రవీందర్ గౌడ్, పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమంలో నవీన ఆదర్శ స్కూల్ విద్యార్థులు

**కొడంగల్ ,సెప్టెంబర్ 01(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో లాహెూటి కాలనీ గణేష్ మండపం ఉత్సవాల్లో భాగంగా నవీన ఆదర్శ స్కూ ల్ విద్యార్థులు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా ర్థులు ఆటా పాటలతో నృత్యాలతో సూపర్ లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భ ంగా ప్రిన్సిపాల్ నరేష్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. గణేష్ ఉత్సవ కమి టీ సభ్యులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ యాజమా న్యానికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సాహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బొంరాస్ పేట మండలంలో బీటీ రోడ్లు ఉన్నా..బస్సు సౌకర్యం సున్నా

- గ్రామాలకు రాని పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులు
- ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,ప్రజలు
- పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- కోస్గిలో డిపో ఉన్న సరిపడా బస్సులు లేవాయే..




**బొంరాస్ పేట,సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతి నిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి గ్రామ గిరిజన తండాలకు బీటీ రోడ్డు పనులు వేగంగా కొనసాగుతు న్నాయి. ఇప్పటికే పలు గ్రామాలకు బీటీ రోడ్లు పూర్తయిన ఆర్టీసీ అధికారులు పల్లె వెలుగు బస్సులను నడపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం గ్రామీణ మహిళల దరి చేరడం లేదు. వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు గ్రామాల నుండి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి తుంకిమేట్ల గ్రామానికి చేరుకొని బస్సులలో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. మరోవైపు విద్యార్థుల పరిస్థితి మరి దారుణంగా తయారైంది. రోడ్డు సౌకర్యం ఉన్న మండ ల పరిధిలోని లింగన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు కొడంగల్ ,పరిగి పట్టణాలలో చదువుల కోసం వెళ్లాలంటే 163వ జాతీయ రహదారి గేటు దగ్గరకు నడక సాగించాలి. కాకర్లగండితండా,బుర్రి తండా,బురాన్ పూర్ పరిధిలోని పలు గిరిజన తండాలకు చెందిన విద్యార్థులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావాలంటే ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. పలుమార్లు స్థానికులు విద్యార్థు ల తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన పట్టించు కోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాలకు పాఠశాలలు,కళాశాల విద్యార్థుల కోసమే ఉదయం,సాయంత్రం వేళల్లో మాత్రమే బస్సులు ఆర్టీసీ అధికారులు నడుపుతున్నారు. నియోజకవర్గంలోని కోస్గి పట్టణంలో నూతన బస్సు డిపో ఏర్పాటు చేసిన సరిపడా బస్సులు లేకపోవడంతో హైదరాబాదు, నారాయణపేట, మహబూబ్నగర్ వంటి ప్రాంతాలకు మాత్రమే బస్సులు నడు పుతున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సాధించి బీటి రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిచేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.

# అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

- ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేష్ బాబు



**హయత్ నగర్, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెం ట్ కోర్సు అతిథి అధ్యాపకులుగా పని చేయుటకు అర్హులైన అభ్య ర్థులు 4వ తేదీ సెప్టెంబర్, 2025 వర కు దరఖాస్తు చేసుకోవలసిందిగా కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ పి.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు సంబంధిత పి.జి. ఎంబీఏ లో 55% మార్కులు కలిగి ఉండా లి.(ఎస్సీ, ఎస్ టిలకు 50% ) నెట్/ స్లెట్/ పి హెచ్ డి కలిగిన వారికి ప్రాధాన్యత. డిగ్రీ కళాశాల లో బోధనానుభావానికి ప్రాధాన్యత. ఖాళీలా వివరాలు బిబి ఏ. 01, మొత్తం ఖాళీలు -01. అర్హత ఆసక్తి కలిగిన అభ్య ర్థులు తమ దర ఖా స్తు లను ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ కార్యా లయం లో 4 సెప్టె ంబర్ 2025 వరకు సమర్పించవలసిందిగా కోరారు. ముఖా ముఖి ఇంట ర్వ్యూ కోసం 8 సెప్టెంబర్ 2025 నాడు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో హాజరు కావలసిం దిగా ప్రిన్సిపల్ కోరారు.

## రాజకీయ కక్ష సాధింపు చర్యలే పిసి ఘోషి నివేదికలు

- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**మోమిన్ పేట సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** రాజకీయ కక్షలతోనే పి సి గోయ ల్ నివేదికను రాద్ధాంతం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కించపరుస్తూ తయా రుచేసిన నివేదిక బీసీ గోయల్ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్గా తయారు చేశారని వాస్తవాలు తెలుసుకొని తయారు చేయలేదని రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే ఆయన సూచనలు ప్రకారం నివేదిక తయారు చేయడం ఎంతవరకు సమం జసమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డి వెంకట్ ఆరోపించారు సోమవారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాబోవు రోజుల్లో బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాక తప్పదని ఆయన అన్నారు కాళేశ్వరంపై పీసీ ఘోషి కమిషన్ ఇచ్చిన రిపోర్టును వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బని వెంకట్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలుపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ సర్ప ం చులు పెద్ద గొల్ల అంజయ్య కాశీరాం సాయిలు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్ రెడ్డి కుశల్ కుమార్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుమ్మరిగూడెం కృష్ణ దళిత గ్రహీత బైండ్ల బుచ్చయ్య యువజ న విభాగ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహబూబ్ అలీ సందీ ప్ టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# నవకలకేంద్రం రోడ్డుకు శంకుస్థాపన

**అల్వాల్, సెప్టెంబర్ 1(జనంసాక్షి):** అల్వాల్ డివిజన్ పరిధిలోని నవకలకేంద్రం వద్ద రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. 15 లక్షల వ్యయంతో చేపట్టబోతున్న ఈ పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్వాల్ డివిజన్‌ను ఆదర్శ వంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల అభివృ ద్ధి కోసం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్ దేవ్, చందు రహమత్ ఖాన్, ఆరిఫ్, రఘునాథ్ రెడ్డి, పాల్గొన్నారు.

# అల్వాల్ ప్రజావాణిలో సమస్యల వెల్లువ




**అల్వాల్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మచ్చబొల్లారం రైల్వే ఎంప్లాయిస్ కాలనీ వాసులు సమస్యల జాబితాను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో చెట్లు ఏపుగా పెరిగి పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొ న్నారు. రహదారి పుట్‌పాత్‌లపై షాపులు ఏర్పాటు చేయడంతో వాహన రాకపో కలు తీవ్రంగా అంతరాయం కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాని టేషన్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కాలనీలో దుర్వాసన, చెత్త సమస్యలు తలెత్తుతున్నాయని వినతిపత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి.విగ్నేశ్వర రెడ్డి, జనరల్ సెక్రటరీ కె.పి.రాజు, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని సందర్శించిన ఉత్తరప్రదేశ్ ప్రజా ప్రతినిధులు అధికారులు



**యాచారం, సెప్టెంబర్ 01 ( జనంసాక్షి):** ఇటీవల మాల్ గ్రామపంచాయతీకి ఆత్మనిర్భర్ ఉత్తమ అవార్డు లభించడంతో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు సోమ వారం ఎంపీడీవో రాధారాణి ఆధ్వ ర్యంలో మాల్ గ్రామపం చాయతీ ని సందర్శించారు. సందర్శనలో భాగంగా ఏఏ అంశాల నిర్వహణలో ఉత్తమ అవార్డు లభించిందో అడిగి తెలుసుకున్నారు. గ్రామప ంచాయతీ పరిపాలన, పన్నుల వసూళ్లు, పశువుల సంత నిర్వహణ, గ్రామపం చాయతీ రికార్డులు, ఇతర అంశాల నిర్వహణకు గాను అవార్డు లభించినట్లు చెప్పారు. అనంతరం పశువుల సంత, పల్లె ప్రకృతి వనం సందర్శించారు. కార్యక్రమంలో యూపీ ప్రజా ప్రతినిధులు, టిఎస్ ఐపిఏఆర్డి అధికారులు అనిల్ కుమార్, సిడిపిఏ స్మిత , ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# అర లీటర్ నానో యూరియా బస్తా యూరియా తో సమానం

- నానో యూరియా వాడండి అధిక దిగుబడి పొందండి
- మండల వ్యవసాయ అధికారి రవినాథ్
- యాచారం రైతు వేదిక లో రైతులకు అవగాహనా కార్యక్రమం



**యాచారం, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉండడంతోపాటు పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉంటుందని తద్వారా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని వ్యవసాయ అధికారులు అన్నారు. సోమవారం రైతు వేదిక వద్ద నానో యూరియా, నానో డీఏపీ వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియాతో గుళికలు యూరియాకు చెక్ పెట్టవచ్చని అన్ని పంటలకు వాడొచ్చని అన్నారు. అర లీటరు నానో యూరియా బస్తా యూరియాతో సమానమని పంటలలో ఎనిమిది శాతం అధిక దిగుబడులను ఇచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పంట వేసిన అనంతరం పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా పిచికారి చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. పంటలకు నానో యూరియా పిచికారి చేయడం వల్ల నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుందని ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాక ఎనిమిది శాతం వరకు దిగుబడులని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అన్నారు. ఈ క్రమంలో రైతులు నానో యూరియా, నానో డీఏపీని వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాక్స్ చేర్మెన్ రాజేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారాడు

- రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాడు
- బిఆర్ఎస్ భవన్ లో పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా మారాడని, కేంద్ర ప్రభుత్వంతో కలిసి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బులాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆరోపించారు. సోమవారం అసెంబ్లీ లో ముఖ్యమంత్రి తమ సభ్యుల పట్ల వ్యవహరించిన తీరును వ్యతిరేకిస్తూ మాజీమంత్రి ,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ చైర్మన్లు బాలమల్లు, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ల తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ తమ సభ్యుడు గంగుల కమలాకర్ ను ఉద్దేశించి మా వైపు రండి, పార్టీ మారండి అనే విధంగా మాట్లాడడం ఇంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. నన్ను నమ్మండి మా వైపు రండి అని పదేపదే మాట్లాడని చూస్తుంటే చట్టాలపై అతనికున్న గౌరవం అర్థమవుతుందన్నారు. ఢిల్లీలో వారి నాయకుడు రాహుల్ గాంధీ సిబిఐ, ఈ డి సంస్థలు బిజెపి జేబు సంస్థలని వ్యాఖ్యానిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సిబిఐ కి అప్పగించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆదాని అంబానీలు దేశాన్ని దోచుకుంటున్నారని బిజెపి కు తొత్తులుగా ఉన్నారని రాహుల్ గాంధీ విమర్శిస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వారితోనే అంటగాగుతున్నాడు అన్నారు. ప్రతి అంశంలో బిజెపి నాటకంలో రేవంత్ రెడ్డి పాత్ర పోషిస్తున్నారన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించే విధంగా నిన్న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీకి చీకటి రోజుగా ఆయన అభివర్ణించారు. ముఖ్యమంత్రి పదవికి మచ్చ తెచ్చే విధంగా ఆయన మాటలు ఉన్నాయన్నారు. 125 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి తమ విధానాలను మార్చుకోకపోతే రానున్న రోజులలో న్యాయస్థానాల వేదికలపై గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# శరీర దారుణ్యానికి క్రీడలు ఎంతో అవసరం

- టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్
- క్రీడలలో సుజాత పాఠశాల విద్యార్థులు ప్రతిభ



**మొయినాబాద్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** శరీర దారుణ్యానికి క్రీడలు ఎంత దోహదపడతాయని రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్ అన్నారు.. టిపి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేఎన్ఆర్ గ్రౌండ్ లో జరిగిన క్రికెట్ టోర్న మెంట్ సీజన్ 6 లో సుజాత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబం ి చడం రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం సుజాత పాఠశాలలో చైర్మన్ అరుణ సింగ్, జయ ప్రకాష్ సింగ్, డైరెక్టర్లు త్రిష సింగ్, ఉదయ్ సింగ్, ప్రిన్సిపాల్ ఎస్ కె వీణ, వైస్ ప్రిన్సిపల్ కె. జియా ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. సుజాత పాఠశాల అండర్ 16 విభాగంలో ప్రథమ స్థానం అండర్కోటి విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందించారు. ఈ క్రీడల్లో 10 పాఠశాలల నుండి సుజాత పాఠశాల ప్రతిభ కనబరచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రికెట్ సతీష్ అసిస్టెంట్ కోచ్ హర్ష మాట్లాడుతూ ..విద్యార్థుల ప్రతిభ పాఠకుశాలకు గుర్తింపు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా దివాస్‌లో వచ్చిన ఫిర్యాదులను తక్షణ పరిష్కరించాలి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీఎస్ ప్రజలతో సమావేశమై, వారు వినిపించిన సమస్యలు, ఫిర్యాదులను శ్రద్ధగా ఆరా తీశారు. ఎస్పీ ప్రజల అభ్యర్థనలు, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పంపిస్తూ, త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించి, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదివాస్ ప్రధాన లక్ష్యమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలను తీర్చేందుకు ముందుంటా

## మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** ప్రజా అవసరాలను తీర్చేందుకు ముందుంటానని పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెన వార్డులో పామెన గేట్ నుండి పామెన వరకు గల రోడ్డు గుంతల మయమయింది. ఈ రోడ్డు వలన ప్రయాణికులకు రాక పోకలకు ఇబ్బంది గా మారింది. ఇట్టి విషయాన్నీ గమనించిన పామెన మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి తన సొంత నిధులతో మట్టి పోయించి గుంతలను మున్సిపాలిటీ సిబ్బంది తో పుడిపించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ కుమార్, బాబు, గ్రామస్తులు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**తలకొండపల్లి సెప్టెంబర్ 01(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్య(35) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. .తలకొండపల్లి ఎస్సై ఎ.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకార ం..అంతారం గ్రామానికి చెందిన మృతుడు కావలి కృష్ణయ్య,కు గత 12 సంవత్సరాల క్రితం విజయతో వివాహం జరిగిందని,వీరికి ఒక బాబు ఉన్నట్లు తెలిపారు.కుటుంబ కలహాలతో తరచూ భార్యాభర్తలు గొడవపడేవారని,గ్రామ పెద్దల సమక్షంలో చాలాసార్లు సర్దు చెప్పిన అతనిలో మార్పు రాలేదని,రోజువారీగా సోమవారం ఉదయం భార్యాభర్తల ఇరువురి మధ్య మరోసారి గొడవ జరిగిందని తెలిపారు. అనంతరం భార్య విజయ కూలి పనుల నిమిత్తం వ్యవసాయ పనులకు బయటకు వెళ్లడంతో,ఇంట్లో ఒంటరిగా ఉన్న కృష్ణయ్య జీవితంపై మనస్థాపం చెంది ఇంటి పైకప్పు గొట్టానికి ఉరి వేసుకుని మృతి చెందారు.మృతుడి అన్న కావలి మల్లేష్ ఫిర్యాదు మేరకు తలకొండపల్లి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై ఎ.శ్రీకాంత్ తెలిపారు.

# చేవెళ్ల అసెంబ్లీ, మండల కాంగ్రెస్ కో-ఆర్డినెటర్లుగా నియామకం



**చేవెళ్ల, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ చేవెళ్ల అసెంబ్లీ, మండల కో–ఆర్డినేటర్లను నియమిస్తూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. చేవెళ్ల అసెంబ్లీ కో–ఆర్డినేటర్ గా పులగూర్ల మహేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మండల కో–ఆర్డినేట ర్లుగా వెంకటేష్, ఫైండ్ల ప్రశాంత్ రెడ్డిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వారికి శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల్ పిఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గొనే ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజఆగి రెడ్డి, చేవెళ్ల మండల్ ప్రెసిడెంట్ వీరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ నర్సింలు, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బచ్చన్నపేట సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన మోతుకూరి రాములు గత వారం రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాని పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని చెప్పిన బచ్చన్నపేట పి ఏ సి ఎస్ బేజాడి సిద్ధులు. ఈ కార్యక్రమంలో మేకల బిక్షపతి. దొమ్మాట శేఖర్.దొమ్మాట శ్రీనివాస్.పత్తి ప్రభాకర్. మోత్కూరి యాదగిరి. ముక్క నాగయ్య. మోత్కూరి ప్రభాకర్ ఉన్నారు